క్లుప్తంగా

విలీన సభ విజయవంతం చేయాలి


పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

గోదావరిఖని: ఐఎఫ్‌టీయూ విలీన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు కోరారు. స్థానిక ఫైలాన్ వద్ద ఆదివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 18న కొత్తగూడెం క్లబ్‌లో ఐఎఫ్‌టీయూ విలీనం సభ ఉంటుందన్నారు. నాయకులు ఐ.కృష్ణ, ఈదునూరి రామకృష్ణ, నరేశ్, ఎం.దుర్గయ్య, ఇ.రాజేందర్, గుండేటి మల్లేశం, కోండ్ర మొగిలి, మొండయ్య, ఎస్.ప్రసాద్, సాంబయ్య, అన్వేష్, రాజన్న పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేవలు మరువలేనివి


నివాళి అర్పిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలు మరువలేనివని ఎస్‌సీఎంకేఎస్ జనరల్ సెక్రటరీ యుతపతి సారంగపాణి అన్నారు. ఆదివారం యైటింక్లయిన్‌కాలనీలో అంబేడ్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆలయ ఫౌండేషన్ సీఈవో రమేశ్, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు రాజేశ్, సతీశ్, వెంకటస్వామి, మదన్‌మోహన్, రాజేందర్ పాల్గొన్నారు.

సన్మానం


సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్

జ్యోతినగర్: హైదరాబాద్‌లోని సీతారామాలయం నుంచి ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరానికి 1,420 కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొన్న ఒల్లాల మల్లేశంను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సన్మానించారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లేశం పాదయాత్ర సేవలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మన మడక క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మల్లేశం

ఓదెల: మండలంలోని మడక గ్రామపంచాయతీలో మడక క్యాలెండర్‌ను జాతీయస్థాయి అవార్డు సాధించిన నాగారం సర్పంచ్ బూడిద మల్లేశం ఆదివారం ఆవిష్కరించారు. కార్యదర్శి జ్యోతి, క్యాలెండర్ రూపకర్త నోముల శ్రీనివాస్‌రెడ్డి, శిక్షణ నిపుణులు కోట సురేందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం


సన్మానిస్తున్న ఉద్యమకారులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలో ఆదివరాహ స్వామి ఆలయంలో ఆదివారం జాతీయ విద్యారత్న అవార్డు గ్రహీత కళాధర్‌రెడ్డిని తెలంగాణ ఉద్యమ కళాకారులు సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యమ కళాకారులు నూనె రాజేశం, మట్ట రాజయ్య, దాసరి రామస్వామి, ప్రతాప్‌రెడ్డి, నర్సింగం, సామ్రాట్, మల్లేశ్, చంద్రమౌళి, రవివర్మ పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఎలిగేడు: మండలంలోని లాలపల్లిలో ఏటా నిర్వహించే మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయక కమిటీ చైర్మన్ కొప్పెర రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మామిడి ఢిల్లేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 13న ఆలయంలో దిష్టికుంభంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 15న స్వామివారి లగ్నపట్నం, 17న నాగవెల్లి పట్నం, అగ్నిగుండాలు, అన్నదానం వంటి కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.


సుల్తానాబాద్: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు


గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న కందుల సంధ్యారాణి

వివేకానందుడికి నివాళి

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం జిల్లావ్యాప్తంగా వివేకానందుడి చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివేకానంద జీవిత చరిత్ర స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న శివాజీ యూత్ సభ్యులు


రామగిరి: సెంటినరికాలనీలో సింగరేణి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



రామగుండం: ర్యాలీలో పాల్గొన్న యువత


కమాన్‌పూర్: రొంపికుంటలో..


సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లిలో..


జ్యోతినగర్: నివాళి అర్పిస్తున్న హిందూవాహిని కార్యకర్తలు


కాల్వశ్రీరాంపూర్ అంబేడ్కర్ చౌరస్తాలో..


పెద్దపల్లిరూరల్: వీహెచ్‌పీ ఆధ్వర్యంలో..

కనుల పండువగా గోదారంగనాథుల కల్యాణం


జూలపల్లి: కల్యాణంలో పాల్గొన్న భక్తులు


పాలకుర్తి: కల్యాణ వేడుకలు

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంట శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీగోదారంగనాథుల కల్యాణం కనుల పండువగా జరిగింది. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తులను ప్రతిష్ఠించారు. అర్చకులు కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కామ రాజు దంపతులు, మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు దంపతులు, అర్చకులు బండవరం రామానుజం, రాజమౌళి పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో..

పాలకుర్తి: మండల పరిధిలోని వేంనూర్ గ్రామంలో ఆదివారం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అదే గ్రామానికి చెందిన డ్రీమ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

సామాజిక సేవలో మహిళలు ముందుండాలి


సన్మానిస్తున్న బాదం వాణి

సుల్తానాబాద్: మహిళలు సామాజిక సేవలో ముందువరుసలో నిలవాలని వాసవి వనిత క్లీన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ అన్నారు. పట్టణంలో వాసవి వనిత క్వీన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే క్లబ్‌కు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని, మరింత ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా అధ్యక్షురాలు పల్లా సౌమ్య, ఉపాధ్యక్షురాలు పల్లా వాణి, చకిలం వాణి, కార్యదర్శి పల్లా అలేఖ్య, కోశాధికారి నాగమల్ల సంధ్య, డైరెక్టర్‌లు అయితు మానస, చకిలం వర్షిణి ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్, కేబినెట్ జాయింట్ సెక్రటరీ యాంసాని రమాదేవి, బాదం వాణి, జిల్లా ఇన్‌చార్జి ఆఫీసర్ అల్లంకి లింగమూర్తి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, శ్రీవేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ పల్లా మురళీధర్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

గోదావరిఖనిటౌన్: స్థానిక సప్తగిరి కాలనీలోని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గుల్బం శ్రీధర్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ(అమెరికా) ఈనెల 10న మద్రాసు రాజా అన్నమలై మండ్రం, చెన్నైలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. విద్యావ్యవస్థలో చేస్తున్న సేవలకు డాక్టరేట్ అందించారు.


కాల్వశ్రీరాంపూర్: మండలంలోని అంకంపల్లి, ఓదెల మండలంలోని కొలనూర్, ఉప్పరపల్లి, పెద్దపల్లి మండలం కొత్తపల్లి వైపు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి మధ్య సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రయాణికులు తికమక పడుతున్నారు. ఏదారి ఏవైపు వెళ్తుందో తెలియక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మార్గం తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం

పెద్దపల్లిరూరల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం రంగాపూర్‌లో ఆదివారం క్లబ్ రీజియన్ మీట్‌లో పాల్గొని మాట్లాడారు. నేత్రవైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఈ రీజియన్ పరిధిలో ఉన్న 14 క్లబ్‌ల ద్వారా సేవలు అందిస్తున్నామని రీజియన్ చైర్‌పర్సన్ సంపత్‌రావు తెలిపారు. ప్రతినిధులు రాజిరెడ్డి, సుప్రియ, వంశీరాజ్, బాబురావు, అశోక్‌కుమార్, గంగాధర్, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, అనిల్‌చారి, శంకర్, శ్రీనివాస్, వెంకటరమణారెడ్డి, శరణ్య, మారుతి, జబ్బార్‌ఖాన్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని విశ్వశాంతి హైస్కూల్‌లో 2005–06లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. గురువులు కన్నూరి లక్ష్మణరావు, రమేశ్, మధు, ప్రభాకర్, అనిల్, షాహెదా పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు సన్మానం


సన్మానిస్తున్న కాంగ్రెస్ ప్రతినిధులు

రామగుండం: ఇటీవల రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన మద్దీ తిరుపతిగౌడ్‌ను నియమించారు. ఆదివారం అంతర్గాం జంక్షన్‌లో కాంగ్రెస్ ముఖ్య ప్రతినిధులు ఆయనను సన్మానించారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, బర్ఫటి శ్రీనివాస్, కొదురుపాక పవన్, కనమల్ల రాకేశ్, బోడకుంట సంతోష్, దారవేణి ప్రశాంత్, చింతల ప్రసన్న, తబ్బు ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత


నిత్యావసరాలు అందిస్తున్న సభ్యులు

జ్యోతినగర్: కట్టుకున్న భర్తను కోల్పోయి.. ముగ్గురు చంటి పిల్లలతో పుట్టెడు కష్టాల్లో ఉన్న ఓ అభాగ్యురాలికి శ్రీసీతారామ సేవాసమితి అండగా నిలిచింది. బియ్యం, నిత్యావసర సరుకులు అందించి భరోసా కల్పించింది. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో రామగుండం మసీద్ కార్నర్‌కు చెందిన పల్లపు సునీతకు సేవాసమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, కంది సుజాత ఆదివారం నిత్యావసరాలు అందించారు. కష్టాల్లో ఉన్న సునీతను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని వారు కోరారు.



పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఆర్యవైశ్యభవన్‌లో ఆదివారం ముందస్తు భోగి వేడుకల్లో ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. భోగిమంటలు వెలిగించి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలిపారు.

విజేతలకు బహుమతి ప్రదానం


గోదావరిఖనిటౌన్: పోటీల్లో గెలుపొందిన మహిళలు


బహుమతి అందజేస్తున్న వోపా నాయకులు

గోదావరిఖనిటౌన్: విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి దుర్గావాహిని మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక నారాయణ పాఠశాల, మార్కండేయకాలనీ శివాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇరిగేషన్ ఇంజనీర్ అంబటి అర్చన సంతోష్‌రావు, వీహెచ్‌పీ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి అందజేశారు. ప్రథమ బహుమతి రమాదేవి, ద్వితీయ ఎర్ర పద్మ, తృతీయ బహుమతి శ్రావ్య గెలుచుకున్నారు. నాయకులు నాగులమల్యాల సత్యం, రవీందర్, ఇసంపల్లి వెంకన్న, ముష్కె సంపత్‌యాదవ్, బండ సమ్మన్న, రాజేశ్, లింగన్న, భవానీ, ఆరెల్లి మమత, స్వప్న లలిత, సంగీత, దీప్తి, శ్రావ్య పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ మహిళలకు..

గోదావరిఖనిటౌన్: రామగుండం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వోపా అధ్యక్షులు నాగుల మల్యాల రాజమౌళి చార్యులు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో పానుగంటి స్వామి, ఆలయ చైర్మన్ మామిడిపల్లి భాస్కర్, కజాంపురం ప్రభాకరచారి, ఉపేందర్, మారుతి, మోహన్, రామయ్య, రాజయ్య పాల్గొన్నారు.


జూలపల్లి: పెద్దాపూర్‌లో బహుమతుల పంపిణీ

పెద్దాపూర్‌లో ముగ్గుల పోటీలు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి బొజ్జ లాస్య గీత, రెండో బహుమతి గడ్డమీది భాగ్య, మూడో బహుమతి మల్కాపురం శిరీషకు బహుమతి అందజేశారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంకెన్ల లక్ష్మన్, తొగరు శ్రీనివాస్, తీగెల అశోక్, ఉమేందర్, దాడి రవీందర్, గణేశ్, వెంకటేశం, చామనపల్లి శంకర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత


నగదు అందజేస్తున్న ఎస్అండ్‌పీసీ అధికారి షబ్బీరుద్దీన్

కమాన్‌పూర్: మండలంలోని పేరపల్లికి చెందిన ఆకుల శ్రావణ్ కుటుంబానికి ఆర్జీ–3 డివిజన్ ఏరియా ఎస్అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బంది ఆదివారం రూ.96,600 అందజేశారు. ఆర్జీ–3 పరిధిలో ప్రవేటు సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించిన శ్రావణ్‌కుమార్ ఇటీవల మృతి చెందాడు. కాగా సెక్యూరిటీ గార్డ్స్ అతడి కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఆర్జీ–3 ఏరియా ఎస్అండ్‌పీసీ అధికారి షబ్బీరుద్దీన్, ఓదన్న, బొచ్చు శంకర్, సతీశ్, కుమారస్వామి, రమేశ్, నాగరాజు, రాజేశం, సదానందం, మహేందర్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆర్జీ–1 ఉపాధ్యక్షుడిగా సదానందం



గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 ఐఎన్‌టీయూసీ నూతన కమిటీని ఆదివారం యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా కచ్చకాయల సదానందం, కార్యదర్శులుగా గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, తాటికొండ అంజయ్య, బుచ్చిరెడ్డి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పరశురాం, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కుశనపల్లి శంకర్, కోశాధికారి కుమార్, అడ్వయిజర్ వెంకటనర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాంబయ్య, గంగాధర్, అనిల్, కుమార్‌తో పాటు 71మందితో పూర్తి కమిటీ ప్రకటించారు. సెంట్రల్ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి, ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, లక్ష్మీపతిగౌడ్, వికాస్‌కుమార్‌యాదవ్, దేవి భూమయ్య పాల్గొన్నారు.

కార్యక్రమం విజయవంతం చేయండి

మంథని: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వచ్చే నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ×లక్ష డప్పులు.. వెయ్యి గొంతుల¥ కార్యక్రమానికి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఆదివారం వారు స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వహించారు.

డాక్టరేట్ గ్రహీతకు సన్మానం

జూలపల్లి: డాక్టరేట్ పొందిన మండల కేంద్రానికి చెందిన మారం తిరుపతియాదవ్‌ను జూలపల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, జూలపల్లి గ్రామ యాదవ సంఘం తరఫున ఆదివారం సన్మానించారు. గొర్రెల పెంపకందారుల సొసైటీ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశంయాదవ్, నాయకులు వెంకటరమణ, మెండె రాజయ్య మల్లేశం, మల్లెత్తుల మల్లేశం, కనుకయ్య, నర్సయ్య, పొలగాని సతీశ్ ఉన్నారు.

నియామకం

రామగుండం: ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కుక్క గంగాప్రసాద్ ఆధ్వర్యంలో సమితి జిల్లా అధ్యక్షుడు మారేడు మోహన్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిగా క్రాంతికుమార్‌ను నియమించారు. శనివారం జిల్లా అధ్యక్షుడు మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన కార్పొరేషన్ అధ్యక్షుడు గంగాప్రసాద్‌కు క్రాంతికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో ఆదివారం వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆదివారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. నాయకులు మేకల విజయ్‌కుమార్, నారాయణదాస్ అశోక్, పడాల రాజయ్య, కనకయ్య, భాస్కర్, వంశీకృష్ణ, చంద్రయ్య, శేఖర్, చందు, నరేశ్, వెంకన్న, రాజు, కిషోర్, వెంకటేశ్ ఉన్నారు.